


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 10 డిసెంబర్ 2025 పేజీలు 10


## కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్న చందానగర్ డిప్యూటీ కమిషనర్, ఏసిపి., టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు

### అక్రమ నిర్మాణదారులకు చట్టాన్ని, చుట్టంగా మారుస్తున్న వైనం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జి.హెచ్.ఎం.సి. పరిధిలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అధికారులపై ఆరోపణలు అన్ని, ఇన్ని కావు.. అక్రమ నిర్మాణాలకు జి.హెచ్.ఎం.సి. పెట్టింది పేరుగా మారిపో యింది అధికారుల పనితీరు అక్రమ నిర్మాణాలపై మీడియాలో వార్త కథనాలు రాని రోజు అంటూ ఉండదు.. ఇటీవల ఏ.సి.బి.దాడులలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పట్టుబడటం గమనార్హం... అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నారు... అక్రమ నిర్మాణాలపై పదుల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చిన వాటిని పరిశీలించి చర్యలు తీసుకునే లోపే నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి.. అందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి... జి.హెచ్.ఎం.సి.పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారులు క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నతాధికారుల వరకు అవినీతి, అక్రమాల్లో మునిగి తేలుతు న్నారు... అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు ప్రారం భంలోనే గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకొని తమ నిబద్ధతతను చాటుకునే అధికారులు లేకుండా పోయారు.. ప్రజలు కట్టిన పన్నులతో ప్రభుత్వ జీతం తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు కొందరు ధనార్జనే ధ్యేయంగా భావించి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు.. అవినీతి అక్రమాలపై సామాన్య ప్రజలు, సామాజిక కార్యకర్తలు, కాలనీ వాసులు పలు రకాల సమస్యలపై ఫిర్యాదులు చేస్తే వాటిపై ఏవిధమైన చర్యలు తీసుకోకపోవడం, కాలయాపన చేయడం అధికారులకు పరిపా టిగా మారిపోయింది.. అధికారుల పనితీరుపై విసిగిపోయి కోర్టు మెట్లు ఎక్కుతున్నారు... శేరిలింగంపల్లి జోన్, చందానగర్ సర్కిల్ అవినీతి అక్రమాలకు పెట్టింది పేరు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా విఫలమైందని మీడియా కథనాలలో, సామాజిక మాధ్యమాలలో మనం తరచుగా చూస్తూనే ఉంటాం. చందానగర్ సర్కిల్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ, ప్లాట్ నెంబర్ 373, ఖానమేట్ విలేజ్, శేరిలింగంపల్లి మిగతా 2లో

### తెలంగాణ ఔన్నత్యాన్ని చాటిచెప్పేదే

# తెలంగాణ తల్లి విగ్రహం

### జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ తల్లి విగ్రహం ప్రాముఖ్యతను నలుమూలలకు విస్తరింప చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అన్నారు. ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని వివిధ శాఖల జిల్లా అధికారులతోకల్సి జిల్లా అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఐక్యత, ఆత్మ గౌరవం,ప్రతిష్టను,ఔనత్వాన్ని పెంపొందించేందుకు తెలంగాణ తల్లి విగ్రహం నిలువడంతోపాటు గుర్తుండి పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాత్ర,ప్రొత్సాహం చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైజింగ్-2047 అనే సంకల్పంతో సిద్ధమైందని,ఈ విజన్ తెలంగాణ అభివృద్ధికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏస్సీ కార్పొరేషన ఈ.డి. రమేష్,జిల్లా సర్వే అధికారి శ్రీరామ్,జిల్లా కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మి తోపాటు జిల్లా అధికారులు,వివిధ విభాగాల పర్యవేక్షకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీదే

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియ గాంధి నెరవేర్చి తెలంగాణ తల్లిగా కీర్తించ బడుతున్నారని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నా రు. మంగళవారం మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ 80వ పుట్టిన రోజు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంబురాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన, కాంగ్రెస్ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ.. జిందాబాద్, జై రాహుల్ గాంధీ, జై ప్రియాంక గాంధీ, జై సీఎం రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశా రు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని, ఎంతోమంది విద్యార్థులు ఆత్మ హత్యలు చేసుకోవడాన్ని చూసి చలించి పోయిన సోనియాగాంధీ నాడు ఎన్నో ఆటం కాలు ఎదురైనా పార్లమెంట్ గేట్లను బంద్ చేయించి, పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోద ముద్ర వేయించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని,ఇది తెలంగాణ ప్రజల పట్ల ఆమెకున్న ప్రేమ, నిబద్ధత, పట్టుదలకు ప్రతీక అని అని గుర్తు చేశారు. 6 దశాబ్దాలు గా స్వరాష్ట్ర కలను సాకారం చేసిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటార న్నారు. తెలంగాణ తల్లి , సోనియా గాంధీ మీద నమ్మకంతోనే గత మిగతా 2లో



సూర్య
www.suryaa.com
బుధవారం
10 డిసెంబర్ 2025

# మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు



చందానగర్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9 విజయ్ దివస్‌ను చందానగర్ డివిజన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మినిమం వేజ్ బోర్డు చైర్మన్ సామ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి, కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర స్థాపన విజయాన్ని ప్రతిబింబిస్తూ పింక్ బెలూన్లను గాల్లోకి వదిలి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9వ తేదీ చిరస్థాయిగా నిలిచిపోయే రోజు. కేసీఆర్ చేపట్టిన 11 రోజులు ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించడంతో, దశాబ్దాల ప్రజా ఆకాంక్షకు న్యాయం లభించింది. ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసుకునేందుకే విజయ్ దివాస్‌ను ప్రతి సంవత్సరం జరుపుకుంటాం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాలా హరీష్, సంగారెడ్డి, కిరణ్ యాదవ్, అల్లావుద్దీన్, రామకృష్ణ గౌడ్ , ప్రకాష్, సలీం, బాల్‌రాజ్, బాబు మల్లేష్, రాజు, గణేష్ రెడ్డి, గౌస్, వంశీ, శ్రీను, శివ, సునీత, శభనా, అనంత రెడ్డి, మలేష్, గిరి, అష్రాఫ్, నగేష్ రెడ్డి, బాబా, జె.వి.రావు, దొంతి చిన్న, రాజ్‌కుమార్, ఉపేందర్ తదితరులు హాజరయ్యారు.

## శ్రీ ధర్మ భక్త సమాజం – శ్రీ తారక ప్రభు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహాపడి పూజ

### శరణం అయ్యప్ప నామ స్మరణతో మారుమోగిన వనస్థలి రామాలయం ప్రాంతం



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః శ్రీ ధర్మ భక్త సమాజం వనస్థలిపురం – శ్రీ తారకప్రభు అయ్యప్ప సేవా సమితి సాహెబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. నారికేళ స్వామి ( 18వ పడి ) పెంద్యాల యాదగిరి ఆహ్వానం మేరకు వనస్థలిపురం గురు ద్వార రోడ్డులోని శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం క ళ్యాణ మండపంలో జరిగిన పూజా కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాలయం పరిసర ప్రాంతాలు శరణం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగాయి. పడి పూజా కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అద్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్‌పాల్గొని స్వామి వారి కృపా ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో అన్నదాన ప్రభువు నారపం దేవదాస్, రుషికేష్ 5వ పడి, శ్రీ రంగం 2 వ పడి, గురు స్వామి క్రిష్ణ, కె. వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ఉత్సాహంగా సాగిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాపడి పూజ విజయవంతం చేసి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న ప్రభువుకు ఆశీస్సులు అందజేశారు.

## సైకో ట్రోఫిక్ సబ్‌స్టాన్స్ గాంజాను సేవిస్తున్న 11 మంది డ్రగ్ కస్టమర్లను పట్టుకున్న తెలంగాణ ఈగల్ ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిషేధిత సైకో ట్రోఫిక్ సబ్‌స్టాన్స్ గాంజాను సేవిస్తున్న 11 మంది కస్టమర్లను మంగళవారం హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈగల్ పోలీసులు పట్టుకున్నట్లు తెలంగాణ ఈగల్ ఫోర్స్ అధికారులు తెలిపారు. అరెస్టు అయిన వారిలో అజ్హర్ (26),హరిప్రసాద్(24),మహేష్ (29),కైలాష్‌నాథ్ (25),శ్రవన్‌కుమార్ (34)తేజవ్విరాజ్ సింగ్ (36),అజ్హరుద్దీన్ (30),అమన్(24),అద్నన్ అహ్మద్ (21),సాహిత్ (25),సాయి కిరణ్(26)లు ఉన్నట్లు వారు తెలిపారు. వీరందరిని స్పాట్‌లోనే టెస్టింగ్ నిర్వహించగా,అందులో డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌ను వాడినట్లు తే లడంతో,వారి తల్లిదండ్రుల సమక్షంలో వారందరిని హెచ్చరించడం జరిగిందన్నారు. వీరిమీద నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్‌స్టాన్స్ యాక్టు,1985కింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్న చందానగర్ డిప్యూటీ కమిషనర్, ఏసిపి., టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు



[3166]

HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
(Special Original Jurisdiction)

SATURDAY, THE TWENTY FIRST DAY OF SEPTEMBER
TWO THOUSAND AND TWENTY FOUR

PRESENT

THE HONOURABLE SRI JUSTICE T.VINOD KUMAR

WRIT PETITION NO: 16191 OF 2024

Between:

Y Rajendar Reddy, S/o Y Malla Reddy, Aged about 30 years, Occ. Business, R/o F No 202, P No 904, Priya Apartments, Ayyappa Society, Madhapur, Hyderabad

...PETITIONER

AND

1. The State of Telangana, represented By its Principal Secretary MA and UD, TS Secretariat, Hyderabad
2. The Commissioner Greater, Hyderabad Municipal Corporation, GHMC, Lower Tank bund road, Hyderabad
3. The Zonal Commissioner, Sherilingampally Municipal Circle, GHMC, Sherilingampally, Cyberabad, Hyderabad
4. The Assistant City Planner, Office of The The Zonal Commissioner, Sherilingampally Municipal Circle, GHMC, Sherilingampally, Cyberabad, Hyderabad
5. Mrs. Meda Naga Sri, W/o M. Subba Rao, Aged about 50 years, Occ. House Wife, R/o A-509, Hill Colony, Nagarjuna Sagar, Vijaypuri Colony, North Nalgonda District Telangana




**మొదటి పేజి తరువాయి :** మండలం పరిధిలోని.. వివాస్పదమైన ,అనధికారిక లేఔట్ లో ఓ నిర్మాణదారుడు ప్రభుత్వం నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా నిర్మాణ అనుమతులు రానీ ప్రాంతంలో తను ఇష్టానుసారంగా ఐదు అంతస్తుల అక్రమ భవన నిర్మాణాన్ని నిర్మించాడు. ఈ అక్రమ భవన నిర్మాణంపై ( రీట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగింది..) ( %ఓ.జూఅశీ% 16191/2024,) కోర్టు అన్ని ఆధారాలను పరిశీలించి ఇది అక్రమ నిర్మాణం అని గుర్తించి సంబంధిత అధికారులకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది... అక్రమ భవన నిర్మాణం కూల్చివేయకుండా నోటీసులతో సరిపెడుతూ కాలయాపన చేస్తున్న డిప్యూటీ కమిషనర్, ఏ.సి. పి.. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు.. కోర్టు ఆదేశాలను సైతం ధిక్కరిస్తూ.. కాలయాపన చేస్తున్న వైనం స్పష్టంగా అర్థం అవుతుంది... కోర్టు ఉత్తర్వులనే లెక్క చేయడం లేదు అంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి.. సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.. చట్టం అక్రమ నిర్మాణ దారులకు చట్టంగా మారుస్తున్న వైనం.. జి.హెచ్.ఎం.సి.చందానగర్ సర్కిల్ లో కోర్టు ఆదేశాలు ఏ మాత్రం లెక్క చేయని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు.. మరి ఉన్నతాధికారులు స్పందించి ఏవిధమైన చర్యలు తీసుకుంటారో మరో కథనంతో మీ ముందుకు..

# శబరిమలై బయలుదేరిన అయ్యప్పలు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9)ః 41 రోజులు పవిత్ర అయ్యప్ప స్వామి దీక్షను నిర్వహించిన అయ్యప్పస్వాములు మణికొండ మున్సిపల్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలై యాత్రకు బయలు దేరారు. ఈ సందర్భంగా ఇరుముడి కట్టుకున్న నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్ధొలు శ్రీరాములు తో పాటు ఇంకా కొంతమంది స్వాములు శబరిమలై బయలు దేరారు. అనంతరం రామక్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ రవి, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ కుమార్, నాయకులు గంగాధర్, తిరుపతి పాల్గొన్నారు.

## జియాగూడ ఇమాంపురాలోని మర్గీమాత దేవాలయం వద్ద సి.సి.రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలోని మర్గీ మాత దేవాలయనుంచి సోనా హోటల్ ప్రధాన రోడ్డువరకు జనరల్ బడ్జెట్‌కింద సి.సి. రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ బి.దర్శన్ ప్రత్యేకంగా నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణతోకల్సి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాకేష్ ,ఆకాష్ వాగ్మారే తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీదే







**మొదటి పేజి తరువాయి :** అసెంబ్లీ ఎన్ని కల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో నిర్వహించిన ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలైందన్నారు. ఆ తరువాత 200 యూని ట్ ల వరకూ ఉచితంగా కరెంట్, రూ 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు మంజూరు, ఉచిత సన్నబియ్యం పంపిణి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తుందన్నారు. 10 ఏళ్ళు పాలనలో బీఆర్ ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ 6 గ్యారెం టీ హామీలను విజయవంతంగా అమలు చేస్తుంటే ఓర్వలేని కేటీఆర్, హరీష్ రావు పెయిడ్ బ్యాచ్, ఫేక్ ప్రచారం చేస్తున్నా య న్నారు. ప్రజలెవరూ వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని ఎన్నికల సమయంలో వారికి కర్రుగాల్చివాత పెడుతున్నా వారి బుద్ధి మారడం లేదని మైనంపల్లి హన్మంత రావు విమర్శించారు. అనంతరం వినాయక్ నగర్ చౌరస్తాలోని పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమా ర్, మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు వెంక టేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, బి కే శ్రీనివాస్,పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్, మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రియ దర్శిని, మల్కాజిగిరి, మౌలాలి, గౌతం నగర్, ఆనంద్ బాగ్, డివిజన్ ల అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్,పోతుల వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, నోరి సత్యమూర్తి, సీనియర్ నాయ కులు వై.శంకర్, బాబు, సత్యనారాయణ, పిట్టల నాగరాజు,సంతోష్ రాందాస్ ముది రాజ్, ఆగమయ్య, బ్రహ్మయ్య, రాము, అలీ, రాజు, నాగరాజు, షకీల్, సయ్యద్ మబ్బు, ఫరీద్, ఆశా, ధరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# నాసా ప్రాజెక్ట్‌కు సిద్ధం అవుతున్న శ్రీ చైతన్య స్కూల్ అబ్దుల్లాపూర్‌మెట్ విద్యార్థినీ, విద్యార్థులు



అబ్దుల్లాపూర్, మేజర్‌న్యూస్: అబ్దుల్లాపూర్‌మెట్ శీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నాసా టీ–షర్ట్ కిట్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్ ఇన్స్‌పెక్టర్ మాధవ రావు మాట్లాడుతూ పరిశోధనరంగంలో రానున్న, రోజులలో ఉండే అవకాశాలు, సాటిలైట్ వ్యవస్థ, అలాగే ప్రస్తుతం ఉన్నటువంటి గూగుల్ మ్యాప్స్, ఫేస్‌బుక్ యూట్యూబ్ సామాజిక మాధ్యమాలు విస్తృతంగా ఉన్నటువంటి ఈ రోజుల్లో, సామాజిక మాధ్యమాలన్నీ ఉపగ్రహాలపై, సాటిలైట్ వ్యవస్థలపై, అంతరిక్ష పరీక్షలపై ఆధారపడి ఉన్నవే అని సూచించారు . ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ సృజనాత్మకతతో ఆలోచించి, అంతరిక్ష పరిశోధనపై అవగాహన పెంచుకోవాలని, రానున్న రోజుల్లో ఒక భూమి కాదు, మానవుడు నివాసం ఏర్పరచుకునే విధంగా, ప్రయోగాలు జరుగుతున్నాయని వివరించారు, సూర్యుడు చంద్రుడు ఒక భూమి లాంటి ఉపగ్రహాలని రానున్న రోజుల్లో చంద్రునిపై కూడా నివాసం ఏర్పరచుకునే విధంగా ప్రయోగాలు జరుగుతున్నాయని, విద్యార్థి దశ నుంచే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని వారు సూచించారు. ఏజీఎం వెంకట్, కోఆర్డినేటర్ రమేష్, డీన్ శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీచైతన్య స్కూల్‌లో విద్యతో పాటు ప్రతిష్టాత్మమైన అంతరిక్ష పరిశోధన గురించి నాసా ప్రోగామ్ నిర్వహిచటం, ఈ విషయంలో సాంకేతిక పరిశోధన మెలుకువలలో శ్రద్ధ తీసుకోవడం శ్రీ చైతన్య స్కూల్ ప్రత్యేకత అని తెలియజేశారు, అలాంటి వాటిలో మన శ్రీ చైతన్య సంస్థలు ప్రతి విద్యాకి చక్కటి నైపుణ్యం నేర్పుతూ శ్రీ చైతన్య ముందు వరుసలో ఉంటుందన్నారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమ ంలో అబ్దుల్లాపూర్ మెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లపాటి శ్రీధర్,చైర్పర్సన్ శ్రీవిద్య, విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో డీన్.శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాటల విందు!



గోవింద్ మల్టీ టాలెంట్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి రెండో రోజు త్యాగరాయ గానసభలో గాయనీ గాయకులు పాటలతో అలరించారు. ఆర్.శైలజ శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సంస్థ అధినేత టీ. గోవింద రావు ఈ వేడుకను సమన్వయము చేశారు.టి. గోవింద్ తో పాటు రవిమన్యు పియంకె రావు వై యస్ రామ కృష్ణ ఆర్.శైలజ పాటలు పాడారు: **ముషీరాబాద్‌ మేజర్ న్యూస్**

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

## హాజరైన సినీ నటుడు సుమన్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్

## ప్రతిభావంతులకు బహుమతులు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేత





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఇండియన్ షోటోఖాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ఎల్బీనగర్‌లోని కె. కె గార్డెన్స్‌లో జరిగాయి. టోర్నమెంట్ డైరెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కరాటే ఒక క్రీడ కాదని, ఆత్మ విశ్వాసాన్ని, క్రమశిక్షణను, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ పద్ధతులను నేర్పుతుందన్నారు. టోర్నమెంట్ డైరెక్టర్ నరేందర్ మాట్లాడుతూ విధ్యార్ధులు, యువత ఆత్మరక్షణ కోసం కరాటే విద్యను తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. విశిష్ట అతిథి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి కరాటే తప్పనిసరి అవసరమన్నారు. వ్యక్తిగత రక్షణకే కాకుండా సమాజ శ్రేయస్సుకు కూడా ఉపయోగపడతుందన్నారు. ముఖ్యంగా ఆడ పిల్లలకు కరాటే ఎంతో అవసరమని, అందుకోసం తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ప్రతి సంవత్సరం నరేందర్ ఆధ్వర్యంలో టోర్నమెంట్‌లు జరగడం అభినందనీయమన్నారు. ఈ ఛాంపియన్ షిప్‌లో వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకరులకు సుమన్, ఇతర అతిథులు కలిసి బహుమతులను, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, ఆర్గనైజర్లు నర్సింగ్, గణేష్, సంపత్, శరత్, శ్రీ కాంత్, శ్రీనివాస్, కోచ్‌లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

### పాతబస్తీ కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



చార్మినార్, మేజర్ న్యూస్: టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో–ఆర్డినేషన్ కమిటీ చైర్మన్, బహదూర్పుర నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో బహదూర్పుర నియోజకవర్గం పరిధిలోని దూద బౌలి డివిజన్ లోనున్న అస్రిత బాలికల హోమ్ లో కాంగ్రెస్ నాయకురాలు, పార్లమెంటరీ ఛైర్పర్సన్ సోనియా గాంధీ గారి 79వ జన్మదిన వేడుకలను చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. బాలికలతో కలిసి సోనియాగాంధీ జన్మదిన వేడుకల కేక్ ని కట్ చేసిన అనంతరం వారందరితో కలిసి సోనియా గాంధీ ఆరోగ్యాంగా ఉండాలని సామూహిక ప్రార్థన చేశారు. అనంతరం స్కూల్ విద్యార్థులతో కలిసి సహబంతి అల్పాహారం విందు చేశారు. ఈ వేడుకలకు అతిథి గా హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైఫుల్లాహ్, హైదరాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుమారి జ్యోతి శెట్టి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ బోనాలు శ్రీకాంత్, దూద బౌలి డివిజన్ అధ్యక్షులు భాను చందర్ యాదవ్, కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణ గోపాల్ సేవా సమితి వారిచే

# ఆర్ఫన్ స్కూల్‌లో అల్పాహారం వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ఫన్ చిల్డ్రన్స్ పాఠశాలలో అల్పాహారం అందజేత కార్యక్రమం జరిగింది. సుమారు 3 వందల మంది పిల్లలకు అల్పాహారం అందజేశామని ఈ సందర్బంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగార్వల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్ కుమార్ లు తెలిపారు. సమాజ హితం కోరుతు మా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి రోజు ఏదో ఒక అనాధ పాఠశాల, వృద్ధాశ్రమంలో అల్పాహారం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, మనోజ్‌గుప్తా, సిద్దార్ధ పొల్చం, సునీల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVILJUDGE,RANAGAREDDY DISTRICT: AT: KUKATPALLY**
O.S. No. 292of 2025

Between:
Bandhakavi Sree Satyavani and Others ...Plaintiff
AND
The Mandal Revenue Officer and another ...Defendant
To,
1. The Mandal Revenue Officer, Serilingampally Mandal, C/o M.R.O Office, Situated at: Serlingampally, Rangareddy District.
2. All Concerned, ....Defendant No.2

PUBLIC NOTICE

Please take notice that the above suit is filed against you the above mentioned Defendants seeking a Declaration of Legal heirs of Late Sri. B. Ramchandra Murthy in respect of suit schedule property i.e., all that Vacant House Site plot bearing No 302-C admeasuring 300.00 Square yards equivalent to 250.84 Square meters in Survey No 77, Kondapur Village of Serilingampally Revenue Mandal and Municipality Rangareddy District and Bounded by North : 30' Wide Road South : Plot No. 287 East: Plot No. 301 West: Plot No.303 and the said suit stands posted to 29.01.2026 for your appearance before the Hon'ble Senior Civil Judge: At Kukatpally. Kindly note that in the event of your non-appearance on the said next date of hearing, the matter will be proceeded with ex-parte
(By order of the Hon'ble Senior Civil Judge, Ranga Reddy: At Kukatpally.)

**SINDE MOHAN**
ANURAG&MOHANASSOCIATES
ADVOCATE
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001# 9849953939

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. JUDCIAL MAGISTRATE RANGAREDDY DISTRICT AT HAYATHNAGAR**
**O.S.NO. 989 OF2025**

**Between:**
1. Smt. Baby Pawle W/o.Late Vinod Pawle, Aged about 56 years., Occ: House wife.
2. Sri. Deepak Pawle, S/o.Late Vinod Pawle, Aged about 32 years, Occ: Private job.
3. Smt. Shivangi Kasam W/o.Srikanth, D/o. Late Vinod Pawle, Aged about 29 years,Occ:Privatejob.

**...Plaintiffs**

**AND**

1. TheTahsildar, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District At Abdullapurmet.
**2.AllConcerned ...Defendants**

**PUBLICNOTICE**

Take notice that the Plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the Legal Heirs of the deceased VINOD PAWLE who died on 30-03- 2025, the above suit is posted on 08.01.2026. If any person/ persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble court at 10.30A.M. bypersonor throughanadvocate failing whichthe matter will be decided on merits.

**SCHEDULEOFPROPERTY-A**

All that piece and parcel of the open land bearing Plot No. 136, admeasuring an extent of 200 sq. yards, or 167.2 sq. meters in survey No's. 12/1, 12/5, 12/11, 12/13 & 12/14, situated at Piglipur Village under BatasingaramGrampanchayath, Hayathnagar Revenue Mandal (Presently AbdullapurmetMandal), Ranga Reddy District, Telangana State,under Registration Sub-District, Pedda Amberpetand bounded by:**NORTH :**33"Wide Road, **SOUTH:** PlotNo.139, **EAST :** PlotNo.137, **WEST :** PlotNo.135.

**SCHEDULEOFPROPERTY-B**

All that piece and parcel of the open land bearing Plot No. 109 Southadmeasuring an extent of 200 sq. yards, or equivalent to 167.22 sq. Meters in survey No's. 12/1, 12/5, 12/11, 12/13 & 12/14 situated at Piglipurvillage, under BatasingaramGrampanchayath, Hayathnagar Revenue Mandal (Presently AbdullapurmetMandal), Ranga Reddy District, Telangana State,under Registration Sub-District, Pedda Amberpet,and bounded by: **NORTH :** NorthPartofPlotNo.109, **SOUTH :** Plot No. 108, **EAST :** SouthPartofPlotNo.96, **WEST :** 33"Wide Road.

***//By the order of the court//***

**VENUKONDA SRUTHI**
**BOMMARAJU SRINIVAS**
**B.KRISHNA**
Advocates,
# 8-7-89/7A, Chaitnya Nagar, B.N.Reddy Nagar, Behind Bharath Petrol Bunk, Sagar Road, Hyderabad–500079. **Cell No:9014580244.**
**CounselforthePlaintiffs**

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF THE FIRST CLASS: MEDCHAL-MALKAJGIRI;**
**AT :: KUSHAIGUDA.**
**O.S.No. 956 OF 2025**

Between:-
Madhusudan Chakravarthy & Another
**....PLAINTIFFS**
**AND**
1. MRO, Kapra Municipality
2. All other concerned
**...DEFENDANTS**

To,
All others concern.
Please take notice that the above named PLAINTIFFS, as the legal heirs of late K. INDUMATHI, filed the above Suit No. 956 OF 2025 for grant of LEGAL HEIR CERTIFICATE for the suit schedule property. The said suit is posted to 02-01-2026 for the appearance of general public. If any person/s interest or claim hereby required to be appeared before the above said court on **02-01-2026 at 10:30 AM** failing which the matter will be decided as per record.

***// BY ORDER OF THE COURT //***
Sd/-
**G.V.R.V. REDDY** (4633) B.A., LL.B.
**J.B KAVITHA**
**ADVOCATES**
High Court of Hyderabad T.S.
Off/Res.: 6-3-609/10, Anand Nagar, Khairatabad, Hyderabad-500 004.
Ph:(0) 23394837
Cell: +91 9849030620

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. JUDICIAL MAGISTRATE RANGAREDDY DISTRICT ATHAYATHNAGAR**
**O.S.NO.988OF 2025**

**Between:**
1. Mohammed Imtiyaz Hussain S/o. Late. Mohd Inayat Hussain, Age: 49 years, Occ: Business.
2. Parveen Sultana W/o. Mohd Burhan Uddin, D/o. Late. Mohd Inayat Hussain, Age: 54 years, Occc: House wife.
3. Nasreen Sultana W/o. M.ASajid, D/o.Late. Mohd Inayat Hussain, Aged : 49 years, Occ: House wife.
4. Shaheen Sultana, W/o. Gulam Yezdani D/o. Late. Mohd Inayat Hussain Aged :49 years, Occ: House wife.
5. Afreen Sultana W/o. Mohammed Mujahid Ali, D/o. Late. Mohd Inayat Hussain, Age: 41 years, Occ: House wife.

**...Plaintiffs**

**AND**

1. TheTahsildar, Abdullapurmet RevenueMandal, Ranga Reddy District
**2. AllConcerned ...Defendants**

**PUBLICNOTICE**

Take notice that the Plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the Legal Heirs of the deceased Late. Aisha Sultana @ Ayesha Sultana who died on 10-10-2019, the above suit is posted on 08.01.2026. If any person/ persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble court at 10.30 A.M. by person or through an advocate failing which the matter will be decided on merits.

**SCHEDULEPROPERTY–A**

All that Piece and parcel of the open land Bearing Plot No. 735 admeasuring 200 Sq.Yards or equivalent to 167.22 Sq. Meters, in survey no. 12/1, 12/5, 12/11, 12/13 & 12/14 situated at Piglipur village, under Batasingaramgrampanchayath, erstwhile Hayathnagar Revenue Mandal, now falls under Abdullapurmet Mandal, Ranga Reddy District under Registration Sub-District, Pedda Amberpet, and bounded by: **NORTH:** Plotno.736. **SOUTH:** Plotno.734. **EAST :** Plot no. 722. **WEST :** 33'WideRoad.

**SCHEDULEPROPERTY–B**

All that Piece and parcel of the open land Bearing Plot No. 236 admeasuring 200 Sq. Yards or equivalent to 167.22Sq. Meters, insurvey no.12/1, 12/5,12/11,12/13 &12/14, 12/15, 12/16(P)& 16 situated at Piglipur village, under Batasingaramgrampanchayath, erstwhile Hayathnagar Revenue Mandal, now falls under Abdullapurmet Mandal, Ranga Reddy District under Registration Sub-District, Pedda Amberpet, and bounded by: **NORTH:** PlotNo.235. **SOUTH:** Plot no. 237. **EAST:** 33'WideRoad. **WEST :**Plot no. 242.

***//By the order of the court//***

**VENUKONDA SRUTHI**
**BOMMARAJU SRINIVAS**
**B.KRISHNA**
Advocates,
# 8-7-89/7A, Chaitnya Nagar, B.N.Reddy Nagar, Behind Bharath Petrol Bunk, Sagar Road, Hyderabad–500079. **Cell No:9014580244.**
**CounselforthePlaintiffs**

# సురక్షిత ప్రసవాలే శ్రేయస్కరం

● మిసెస్ మామ్ గ్రాండ్ ఫినాలెలో డాక్టర్ అభినయ్ ● డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఫౌండేషన్, కిమ్స్ కడల్స్ కొండాపూర్ ఆధ్వర్యంలో నిర్వహణ






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇటీవలి కాలంలో ప్రసవం అంటేనే సిజేరియన్ అంటున్నారని, వాటి కంటే సురక్షిత, సాధారణ ప్రసవాలే ఎప్పుడూ శ్రేయస్కరమని కిమ్స్ గ్రూప్ ఆస్పత్రుల సీఈఓ డాక్టర్ అభినయ్ తెలిపారు. సాధారణ ప్రసవాల మీద అవగాహన పెంపొందించే లక్ష్యంతో డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఫౌండేషన్, కిమ్స్ కడల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహించిన మిసెస్ మామ్ తొమ్మిదో సీజన్ గ్రాండ్ ఫినాలె కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. డా. శిల్పిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం గర్భిణీ స్త్రీలకు మాతృత్వంలో ఉన్న సవాళ్లు, ఆనందాల గురించి తెలుసుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది. తొమ్మిదో సీజన్‌కు మొత్తం 220జంటలు పేర్లు నమోదు చేసుకోగా వారిలో 57జంటలు గ్రాండ్ ఫినాలెకు అర్హత సాధించారు.వారందరినీ డాక్టర్ అభినయ్ అభినందించారు. మాతృత్వం అనేది ఒక మధురానుభవం అని, అందులోని ప్రతి దశనూ తల్లిదండ్రులు ఇద్దరూ ఆస్వాదించాలని తెలిపారు. గర్భిణి అయిన భార్యను కంటికి రెప్పలా కాపాడుకోవడంతో పాటు, పుట్టబోయే బిడ్డ సంరక్షణ విషయంలో కూడా తండ్రులది చాలా కీలక పాత్ర అని ఆయన చెప్పారు. భర్త చేదోడువాదోడుగా ఉంటే భార్య తన మాతృత్వాన్ని మరింత ఆస్వాదించగలదని వివరించారు.జంటలను ఉద్దేశించి కిమ్స్ కడల్స్ ఆస్పత్రి ఆబ్స్టెట్రిక్స్,గైనకాలజీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కె. శిల్పిరెడ్డి మాట్లాడుతూ,సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం తో పాటు కుటుంబం యొక్క గొప్పతనాన్ని పరిచయం చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం అన్నారు. మిసెస్ మామ్ తొమ్మిదో సీజన్ గ్రాండ్ ఫినాలెలో విజేత గా దిల్లీకి చెందిన పాయల్-అక్షయ్ రాథోడ్ నిలిచారు. మొదటి రన్నరప్‌గా నాగలత-అజయ్, రెండో రన్నరప్‌గా నందిని-హర్ష దంపతులు నిలిచారు. విజేతకు కిమ్స్ కడల్స్ కొండాపూర్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా డెలవరీ చేయనున్నారు. మొదటి, రెండవ విజేతలకు బహుమతులు అంజేశారు.

# ఆకట్టుకున్న కూచిపూడి రంగప్రవేశం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9 : శ్రీవారి పాదాలు భరతనాట్యం, కూచిపూడి డాన్స్ అకాడమీ గురు రమాదేవి నల్ల శిష్యురాళ్లు ఓమిషా ఐశని, దీక్ష రెడ్డి ఇరువురు కూచిపూడి రంగ ప్రవేశం ప్రదర్శన రవీంద్రభారతిలో నిర్వహించారు. ఓమిషా 9 ఏళ్ల వయసు నుండి కూచిపూడి నృత్యం పై మక్కువతో గురు రమాదేవి నల్ల వద్ద అభ్యసిస్తుంది. శాస్త్రీయ నృత్యం నేర్చుకొని ఆమె తన అభిరుచిని తెలియజేశారు. తన విద్యతోపాటు ,కళారూపాన్ని సమతుల్యం చేస్తుంది. అన్నమయ్య పురంలోని శ్రీ అన్నమాచార్య భవన్, బంజారా కొండల్లో సప్తపరని, శిల్పారామం లో ఓమిషా చాలా ప్రదర్శనలు ఇచ్చింది. పట్టుదల, శ్రద్ధ తో కూచిపూడి లో ప్రభుత్వ గుర్తింపు పొందిన డిప్లమా కోర్సును కూడా పూర్తి చేసింది.దీక్ష రెడ్డి ఐదు సంవత్సరాల వయసు నుండే దీక్షా రెడ్డి కళాత్మక ప్రయాణం మొదలైంది. శాస్త్రీయ నృత్యం పై క్రమశిక్షణ, ప్రేమ, లోతైన అభిరుచిని పెంపొందించుకుంది. క్లిష్టమైన కదలికలు, వ్యక్తి కరణలో నైపుణ్యం సాధించడానికి తనకు తాను నిర్దేశించుకోవడం కూచిపూడి గొప్ప సాంప్రదాయాలన్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ దీపిక నగేష్ పాల్గొని ఓమిషా ఐశని, దీక్ష రెడ్డిని అభినందించారు.



ముందుగా బ్రహ్మాంజలి, జతి స్వరం, కృష్ణ శబ్దం, జావలి, తరంగం, తిల్లాన తదితర అంశాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నట్టు వాంగం చంద్రకాంత్, కొరియోగ్రఫీ పద్మభూషణ్ డా,వెంపటి చిన్న సత్యం, ఓకల్ చంద్ర రావు, మృదంగం శ్రీధర్ ఆచార్య, ఫ్లూట్ ఉమా వెంకటేశ్వర్లు వాయిద్య సహకారాన్ని అందించారు.

# విజయ్ దివస్..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారుబిముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లో విజయ దివాస్ సంబరాలు అంబరాన్నంటాయి. ముషీరాబాద్ డివిజన్ 44 బస్ స్టాప్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, గాంధీనగర్ డివిజన్ సురభి పాఠశాలకు ఎదురుగా తెలంగాణ తల్లి చిత్రపటానికి అభిషేకం చేసి, కవాడిగూడ డివిజన్ హైదరాబాద్ స్టడీ సెల్ కి దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, దోమలగూడ యూపీఎస్సీ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేసి, రాంనగర్ డివిజన్ రాంనగర్ చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, అడిక్మెట్ డివిజన్ అచ్యుత రెడ్డి మార్గంలో, తెలుగు తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నల్లకుంట ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి, బోలకపూర్ డివిజన్లోని రంగా నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం, చేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ,బి ఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జై సింహా , ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ఢిల్లీని వణికించి ప్రత్యేక రాష్ట్ర ప్రకటనను సాధించిన రోజు డిసెంబర్ 9 'విజయ్ దివస్' అని పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.ప్రత్యేక తెలంగాణ బిల్లు కోసం పార్లమెం టులో పోరాడిన తీరును గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల అధ్యక్షులు, శ్రీధర్ రెడ్డి,రాకేష్ కుమార్, శంకర్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, వై శ్రీనివాస్, కార్యదర్శులు, ఆకుల అరుణ్ కుమార్, శ్రీకాంత్, సాయి కృష్ణ, దామోదర్ రెడ్డి, సురేందర్, మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ డెక్కన్ రోటరీ క్లబ్ 2025

డిసెంబర్ 7న "9వ వార్షిక గోల్ఫ్ ఫర్ ఛారిటీ - ఫండ్ రైజింగ్ టూర్నమెంట్" ను నిర్వహణ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రోటరీ అనేది 1.4 మిలియన్ల సభ్యులతో కూడిన గ్లోబల్ నెట్‌వర్క్ %-% పొరుగు వారు, మిత్రులు, నాయకులు మరియు సమస్య పరిష్కారకులు. ప్రపంచవ్యాప్తంగా, సమాజంలో లేదా వ్యక్తిగతంగా, శాశ్వతమైన మార్పును తీసుకురావడానికి ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి చర్యలు తీసుకునే ప్రపంచాన్ని రోటరీ విశ్వసిస్తుంది. హైదరాబాద్ డెక్కన్ రోటరీ క్లబ్ (రోటరీ ఇంటర్నేషనల్ నెట్‌వర్క్‌లో భాగం. 1988లో స్థాపించబడిన ఈ క్లబ్‌లో విభిన్న వృత్తుల నుండి 75కి పైగా సభ్యులు ఉన్నారు. స్నేహం, సేవా భావం మరియు రోటరీ ఫౌండేషన్‌కు చేసిన సేవలలో గర్వకారణమైన సంప్రదాయం ఉంది. సమాజ సేవ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను సేకరించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ పలు చారిటీ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. రాందేవరావు ఆసుపత్రిలో ఉన్న ఐ క్యార్ సెంటర్‌లో కన్ను చికిత్స సేవలను బలోపేతం చేయడం మరియు ఆధునిక శస్త్ర చికిత్స పరికరాలను ఏర్పాటు చేయడానికి ఈ గోల్ఫ్ చారిటీ ఫండ్‌రైజర్ నిర్వహించబడింది. ఈ సందర్భంపై మాట్లాడిన రోటరీ డెక్కన్ అధ్యక్షురాలు అనూ ఖండ్రే మాట్లాడుతూ, "ఈ సంవత్సరం మా 'రోటరీ గోల్ఫ్ ఫర్ ఛారిటీ టూర్నమెంట్' 9వ ఎడిషన్. 120 మందికి పైగా సామాజిక సేవాభిలాషి గోల్ఫర్లు మరియు స్పాన్సర్ల నుంచి అద్భుతమైన మద్దతు లభించింది. మా స్పాన్సర్ల ఉదారత, వారి నిధులతో చేసిన సహకారం రోటరీ డెక్కన్ సేవా కార్యక్రమాలకు వినియోగించబడుతుంది. ముఖ్యంగా, కుక్కట్‌పల్లి రాందేవరావు ఆసుపత్రిలో ఉన్న ఐ క్యార్ సెంటర్‌లో కన్ను సంరక్షణ సేవలను బలోపేతం చేయడం మరియు ఆధునిక శస్త్ర చికిత్స పరికరాలను అందించడంలో వినియోగిస్తాము. మా స్పాన్సర్లకు ధన్యవాదాలు తెలుపుతూ, అవసరమైన వారికి శాశ్వత మార్పు తీసుకురావడంలో వారి నిరంతర సహకారం కొనసాగాలని ఆశిస్తున్నాము" అని తెలిపారు.

# హిందీ సలహాదారుడిగా ఎస్ గైబు వల్లి నినియామకం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నిర్వహించే కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడిగా హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి నియమితుల య్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుతూ తన 18 సంవత్సరాల వయస్సు నుండి హిందీ భాష ప్రచారానికి చేస్తున్న కృషి, తెలుగు రాష్ట్రాల్లో హిందీ భాషాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, హిందీ భాష సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. తనకు హిందీ భాషపై ఉన్న నిబద్ధతను గుర్తించి కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సలహాదారుడిగా నియమించినందుకు గానూ కేంద్ర హెూం శాఖ, సహకార శాఖ మంత్రి అమిత్ షాకు, కేంద్ర ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖలో హిందీ భాషాభివృద్ధికి మరింత ఉత్సాహంగా పనిచేస్తానని, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ హిందీ సలహాకార సమితిలో అధ్యక్షుడిగా కేంద్ర హెూం శాఖ మంత్రి , సహకార మంత్రి అమిత్ షా, సభ్యులుగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రులైన క్రిష్ణ పాల్ గుర్జర్ మరియు మురళీధర్ మోహల్ ,ముగ్గురు రాజ్యసభ సభ్యులు, ముగ్గురు లోక్ సభ సభ్యులు, కేంద్ర సహకార మంత్రిత్వశాఖ, రాజ్ బాషా విభాగం నామినేట్ చేసిన వారు ముగ్గురు, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సెక్రటరీ, అడిషనల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు సభ్యులుగా వుంటారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు హిందీ ప్రముఖులు, హిందీ భాషాభిమానులు ఎస్.గైబువల్లికీ శుభాకాంక్షలు తెలియచేస్తూ... గైబువల్లి నియామకం తెలుగు వారికి దక్కిన అరుదైన గౌరవంగా అభివర్ణించారు.

# రెండవ రోజు గ్లోబల్ సమ్మిట్ దృశ్య మాలిక







































# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో కీలక ఒప్పందం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 వేదికగా తెలంగాణ ప్రభుత్వానికి, రిధిరా గ్రూప్‌కు మధ్య చారిత్రక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్ సమీపంలోని యాచారంలో ప్రపంచ స్థాయి లగ్జరీ వెల్‌నెస్ హాస్పిటాలిటీ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై మొత్తం రూ.117 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. హాస్పిటాలిటీ, టూరిజం రంగాల్లో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి ఇది మరో ప్రధాన అడుగుగా అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రణాళికలో కీలక భాగంగా నిలవనుంది. హైదరాబాద్‌కు సమీపంలో రూపుదిద్దుకుంటున్న భారత్ ఫ్యూచర్ సిటీని నివాస, వాణిజ్య, పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, వినోద రంగాలతో కూడిన ఆధునిక నగరంగా అభివృద్ధి చేస్తున్నారు. స్మార్ట్ మౌలిక సదుపాయాలు, డిజిటల్ కనెక్టివిటీ, పర్యావరణ అనుకూల విధానాలతో ఈ నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నగరంలో యాచారం హాస్పిటాలిటీ ప్రాజెక్ట్ ఒక ప్రధాన ఆకర్షణగా మారనుంది. ప్రాజెక్ట్ వివరాలను వెల్లడిస్తూ అధికారులు తెలిపిన ప్రకారం, ఇందులో 150 గదుల ప్రీమియం హోటల్‌తో పాటు రెండు ఫుడ్ అండ్ బీవరేజ్ అవుట్‌లెట్లు ఏర్పాటు చేయనున్నారు 18,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేక వెల్‌నెస్ సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నారు. అదేవిధంగా అమ్మకాలు, లీజు సౌకర్యాలతో 20 లగ్జరీ బ్రాండెడ్ విల్లాలు కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఏర్పాటవుతాయి. ఈ అభివృద్ధి ద్వారా రాబోయే రెండేళ్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 300కు పైగా ఉద్యోగావకాశాలు కల్పించబడనున్నాయని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా రిధిరా గ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ రితేష్ మస్తిపురం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదరడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో లగ్జరీ వెల్‌నెస్ హాస్పిటాలిటీ రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్ట్‌ను నిర్ణీత కాలంలో పూర్తి చేసి, తెలంగాణను అంతర్జాతీయ స్థాయి టూరిజం గమ్యస్థానంగా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్‌కు అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా వేగవంతంగా మంజూరు చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. పనులు సకాలంలో పూర్తి అయ్యేలా పూర్తి స్థాయి సహకారం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. రిధిరా గ్రూప్ త్వరలో డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేసి, దశలవారీగా పనులను ప్రారంభించనుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ టూరిజం పాలసీ 2025 నుంచి 2030, రాష్ట్ర విజన్ 2047, అలాగే భారత్ ఫ్యూచర్ సిటీ ప్రణాళికలకు అనుగుణంగా అమలు కానుంది. దీనివల్ల యాచారం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతమై, ఉపాధి అవకాశాలు పెరిగి, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి గణనీయమైన తోడ్పాటు లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## కూచిపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## టీమ్ కూచిపూడి పేరిట జయంత్యోత్సవ వేడుకలు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9 : ప్రముఖ చలన చిత్ర నృత్య దర్శకులు పసుమర్తి కృష్ణమూర్తి శతవర్ష జన్మదినం పురస్కరించుకుని డిసెంబర్ 11 గురువారం కూచిపూడి ఫౌండేషన్ , నిర్వహణలో పలువురు కూచిపూడి గురువులు కలిసి "టీమ్ కూచిపూడి" పేరిట జయంత్యోత్సవ వేడుకలు భారతీయ విద్యా భవన్లో మధ్యాహ్నం 2:30గంటల నుండి 9 గంటల వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలలో కూచిపూడి గురువులు, విద్యార్థులు, సినీ ప్రముఖులు, ఉన్నత అధికారులు పాల్గొంటారని వివరించారు. ఈ వేడుకలలో ఎనభై నర్తకీమణులు పసుమర్తి కృష్ణమూర్తి చలన చిత్రాలలో నృత్యీకరించిన నృత్యాలను ప్రదర్శించనున్నారు. కూచిపూడి నృత్య వివిధ రీతులని, ఆలనాటి కూచిపూడి నాట్య స్థితి గతులు వాటి తదుపరి గణించిన ప్రపంచ ఖ్యాతి, ప్రాముఖ్యతలను నాట్య గురువులు విశదీకరించనున్నారు.

## బోనస్ రాయబారిగా అనంత్ సోమాని నియామకం

**- కోల్కతా 67వ అశోక్ రుయా వింటర్ నేషనల్స్లో భాగంగా బోనస్ బ్రిడ్జ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం**




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:: పార్క్స్ కార్టముండి, భారతదేశంలో కార్డులు కార్డ్ గేమ్ల ప్రముఖ తయారీదారు, పంపిణీదారు. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక దీర్ఘకాలంగా కొనసాగుతున్న బ్రిడ్జ్ టోర్నమెంట్లలో ఒకటైన 67వ అశోక్ రుయా వింటర్ నేషనల్స్ కోసం బ్రిడ్జ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఛాంపియన్షిప్ డిసెంబర్ 1 నుండి 11, 2025 వరకు కోల్కతాలోని బిస్వా బంగ్లా కన్వెన్షన్ సెంటర్లో జరుగుతుంది. అనుభవజ్ఞులైన ఆటగాళ్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన లెజెండరీ బోనస్ ప్లేయింగ్ కార్డ్లతో ఈ టోర్నమెంట్ నిర్వహించబడుతోంది. ఇవి ఆట స్థాయిని మెరుగుపరచడమే కాకుండా, బ్రిడ్జ్ ఆట యొక్క శాశ్వతమైన అందం చిరకాల ఆకర్షణను కూడా జరుపుకుంటాయని దేబాశిష్ రే, వైస్ ప్రెసిడెంట్, బ్రిడ్జ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అన్నారు. ఆసియా క్రీడలలో కూడా ఇది ఒక విభాగం, అక్కడ భారతదేశం అనేక పతకాలను సాధించింది. అలాగే ఐఐటిలు, ఐఐఎంల వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో కూడా ఈ ఆట విస్తృతంగా ప్రాక్టీస్ చేయబడుతోంది, ఇది సమస్య పరిష్కారం నిర్ణయాత్మక నైపుణ్యాలను మెరుగుపరుస్తుందని దేబాశిష్ రే తెలిపారు. ఆరు దశాబ్దాలకు పైగా, అశోక్ రుయా వింటర్ నేషనల్స్ భారతదేశ బ్రిడ్జ్ సమాజానికి ప్రధాన వేదికగా నిలుస్తోంది. దేశం నలుమూలల నుంచి ఆటపై ప్రేమ, సవాలు స్నేహభావంతో కూడిన అనుభవాన్ని పంచుకునే ఆటగాళ్లు ఈ టోర్నమెంట్కు చేరుకుంటారు.

# సమస్యలను పరిష్కరించకపోతే జర్నలిస్టుల జనచైతన్య యాత్ర నిర్వహిస్తాం : మామిడి సోమయ్య






కొంపల్లి మేజర్ న్యూస్ : జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య హెచ్చరించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ, ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ, ఏ ఒక్క రాజకీయ పార్టీకి, పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరఘషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలు ఉన్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘం అధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఈ మహాసభలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ కో- కన్వీనర్ లు వల్లాల జగన్, ఆర్. వెంకటేశ్వర్లు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.


సోనియా గాంధీ 79వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ డివిజన్ లైబ్రరీ చౌరస్తా (బడా గణేష్) ఖైరతాబాద్ వద్ద కేక్ కట్ చేసి శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్న పి విజయ రెడ్డి. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, మహిళలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# ఘనంగా పిడియాట్రిక్ ప్రొ.డా. ఎన్.రవికుమార్ జన్మదినోత్సవ వేడుకలు

## పెట్లబుర్జు మాడ్రన్ మెటర్నిటీ ఆసుపత్రిలో-నిలోఫర్ ఆసుపత్రిలో ఘనంగా జన్మదినోత్సవ వేడుకలు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పిడియాట్రిక్ ప్రొ.డా. ఎన్.రవికుమార్ 64వ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం పెట్లబుర్జులోని ప్రభుత్వ మాడరన్ మెటర్నిటీ ఆసుపత్రిలోని నవ జాత శిశువు వార్డు ఛాంబర్‌లో, నిలోఫర్ ఆసుపత్రిలోకూడ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెట్లబుర్జులోని మెటర్నిటీ ఆసుపత్రిలో అక్కడి ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది తదితరులు విచ్చేసి,ప్రత్యే కంగా డా. రవికుమార్ చేతులమీదుగా కేక్‌ను కట్ చేయించి, ఆయనకు ప్రత్యేకంగా కేక్‌ను తినిపించి, జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నిలోఫర్ ఆసుపత్రిలోకూడా డా. రవికుమార్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్కడి జూనియర్,సీనియర్ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బందికల్సి ఆయనచేత ప్రత్యేకంగా కేక్‌ను కట్ చేయించి,జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. పావనీ,మెటర్నిటీ ఆసుపత్రి డాక్టర్లు డా. సంధ్య,డా.శ్రీవాణి,డా. ఆస్ఫా,డా. దీప్తి,నర్సింగ్ సిబ్బంది భాగ్య,ఉజ్వల,రమాదేవి ,జరోనిక ,మాధూరి,అనురాధ,అర్షియా బేగం,మెడికల్ టీమ్ భార్గవి,అర్షద్,శిల్పి,ఆరోగ్యశ్రీ తరపున రఘు, శివతోపాటు పలువురు ప్రత్యేకంగా డా. రవికుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి,కేక్ తినిపించి,జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలిపారు.


సోనియా గాంధీ 79వ జన్మదినాన్ని పురస్కరించుకొని బసవతారకం క్యాన్సర్ హాస్పటల్లో పేషెంట్లకు పండ్లను పంపిణీ చేసిన పి విజయ రెడ్డి, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, మహిళలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను కీలక మలుపు తిప్పిన డిసెంబర్ 9ని విజయ్ దివస్ కార్యక్రమాన్ని బి. ఆర్. ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుల సూచనల మేరకు ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సబండ వర్గాల పోరాటం అమరులు త్యాగం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏళ్లు అయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రథసారథి కేసీఆర్ 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రక



రోజు ఈరోజు సందర్భంగా ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం జరుపుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్ టోర్నమెంట్‌లో మెడల్స్ సాధించిన హయత్ నగర్ స్టూడెంట్స్




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సింథటిక్ ట్రాక్ లో అథ్లెటిక్ టోర్నమెంట్లో హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు మెడల్స్ సాధించినట్లు ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. హయత్ నగర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న ధోని ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించాడు. 1.5 కిలోమీటర్లు రా పరుగులో రెండవ స్థానం సాధించి, జనవరిలో బెంగళూరులో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్ మీట్ కు ఎంపిక అయ్యాడు. బీకాం ఫస్ట్ ఇయర్ చదువుతున్న సౌమ్య 10 కిలోమీటర్ల పరుగు పట్టణంలో రెండవ స్థానం సాధించింది. బీఎస్సి ఫస్టియర్ స్టూడెంట్ బిందు ఎనిమిది వందల మీటర్ల పరుగులు ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. 400 మీటర్ల పరుగులు రెండో స్థానం సాధించింది. పురుషుల విభాగంలో 400 మీటర్ల పరుగులు భాను ప్రసాద్ తృతీయ స్థానం సాధించాడు. మంగళవారం విద్యార్థులను కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు అభినందించి సత్కరించారు. గేమ్స్ లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనితను ప్రిన్సిపల్ అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ ఏఎస్



కోఆర్డినేటర్ మధు, అకాడమీ కోఆర్డినేటర్ నరసింహ, అధ్యాపకులు, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 127 రంగారెడ్డి నగర్ డివిజన్ ఐడిపిఎల్ గూడెన్ మెట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో గల గణేష్ మండపాన్ని గత శనివారం మధ్యాహ్నం తెలంగాణ హౌసింగ్ బోర్డ్ అధికారులు కూల్చివేశారు. ఈ విషయాన్ని మండప నిర్వాహకులు, బస్తీ వాసులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మంగళవారం గూడెన్ మెట్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ మండప కూల్చివేత విషయాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు, క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాథ్, సతీష్ గట్టోజీ, కార్తీక్ గౌడ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, కాలనీ వరకు ఎస్ . శ్రీనివాసులు, అశోక్, ప్రభు, శ్రీకృష్ణ, జి .యాదగిరి, సాయి, నాగరాజు, ప్రవీణ్, టీ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయక ఆటో డ్రైవర్లను మోసం చేస్తోంది - జేపీసీ ఆగ్రహం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయక కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను దగా చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నిలబెట్టుకోకపోతే నిరవధిక ఆటో బంద్ చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ ఖైరతాబాద్ ఆర్‌టిఏ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగిన భారీ ధర్నాలో బి. వెంకటేశం, రూప్ సింగ్, ఎం.ఏ. సలీం, వేముల మారయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఆటో మీటర్ ఛార్జీలు 13 ఏళ్లుగా పెంచకపోవడం, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఆటో డ్రైవర్‌కు వార్షికంగా




రూ.12 వేల ఆర్థిక సహాయం, రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు, ఆటో మీటర్ ఛార్జీలు కిలోమీటర్‌కు రూ.20, మినిమం రూ.50 చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. అలాగే ఓలా%-%ఉబెర్%-%రాపిడో వంటి యాప్‌ల నియంత్రణ, అక్రమ ఆటోలను అరికట్టడం, ప్రమాద భీమా రూ.10 లక్షలకు పెంపు వంటి అంశాలను కూడా జేఏసీ ముందుకు తెచ్చింది.

# శ్రీ కృష్ణ రాయబారం :



శివాని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో 2 పద్య నాటకాలను ప్రదర్శించారు.శ్రీ కృష్ణ రాయ బారం / కర్ణ సందేశం లను ప్రదర్శించారు.వనం కవిత / రవీందర్ రావు/ తదితరులు పాల్గొన్నారు.పరమేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. .: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## నేడు అలకాపురి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కళా వేదికపై పౌరాణిక పద్య నాటక ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శత జయంతి సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వారి సౌజన్యంతో శ్రీ చోడేశ్వర నాట్య కళా మండలి వారి సమర్పణలో అలకాపురిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయం వేదికపై ఈనెల 10వ తేదీ సాయంత్రం శ్రీ కృష్ణ రాయభారము పౌరాణిక పద్య నాటకం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పౌరాణిక పద్యనాటకంలోని మయసభ, శయన దృశ్యం, శ్రీకృష్ణ రాయభారములోని సోలో పద్య ఆలాపన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కళాభిమానులు, కాలనీల వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని కళాకారులను ప్రోత్సహించాలని వారు కోరారు.

# మిన్నేటి సూర్యుడు వచ్చేనమ్మా!



ప్రదీప్ చంద్ర ఈవెంట్స్ సమర్పణలో హిందీ/ తెలుగుసాంగ్స్ గాయనీ గాయకులు మధురంగా ఆలపించారు. వి.ప్రదీప్ చంద్ర (ఫౌండర్ ప్రెసిడెంట్) ఈ వేడుకను నిర్వహించారు.ఆర్.జ్యోతి/ జ్యోస్న /కామేశ్వరి/ టి. కృష్ణ మోహన్/ టీ. శోభన్/రామ కృష్ణ/తులసీ రాం ( వ్యాఖ్యాత)...పాటలను పాడారు.కొత్త కుండ సురేష్ పాల్గొన్నారు.మిన్నేటి సూర్యుడు వచ్చేనమ్మా...అంటూ ప్రదీప్ చంద్ర పాడిన పాట సమ్మోహనంగా సాగింది.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## దిల్వార్‌గూడ సర్పంచ్‌గా మంజుల చత్రునాయక్ ఏకగ్రీవం



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (డిసెంబరు 9): మహే శ్వరం మండల దిల్వార్ గూడ గ్రామ సర్పంచ్‌గా సభావత్ మంజుల ఛత్రు నాయక్ ఏకగ్రీవంగా ఎన్ని కైనారు. మంగళ వారం దిల్వార్ గూడ గ్రామ పంచాయితీకి ఒకే ఒక్క నామినేషన్ రావ డంతో ఆగ్రామ పంచా యితిని ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు అధికారులు తెలి పారు.

**IN THE COURT OF THE HO'BLE JR.CIVIL JUDGE R.R.DIST. AT: HAYATHNAGAR.**

O.S.NO. 1066 of 2025

Between:
Sujatha ...plaintiff.
and
V.G.Gyaneshwar and another ...Defendants

TO
All concerned ( Defendant nc.2)

Please take notice that, the above named plaintiff SUJATHA D/o Gajapaka Vemanna aged 30 yrs. occ; house hold R/o Hon, 14-8-247/5, chudibazar, Begumbazar, Hyderabad, has filed the above mentioned suit to declare her as the legal heir of her mother late JOGELLA YADAMMA who died on 18-1-2014 inrespect of plot no.1124 admeasuring 202 sq.yrds situated at Adilaxml. nagar, Pasumamula village, Hayathnagar Mdl,R.R.Dist. agaist you and another, before the above mentioned. court ,and the same is posted to 9-1-2026 for the appearance of any concerned persons, as such be present on 9-1-2026 before the above men-tioned Hcn'ble court at 10.30 A.M., failing which the matter shall be decided in your absence as per law.

// BY ORDER OF THE COURT//
**M.VEERESHAM,** Advocate,
Office at 19-1-658, Doodh Bowli,
Hyderabad A.P.- 64, T.S.
Cell No. 98498 34481

# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ స్టాలిన్ నగర్ కాలనీలోని శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనసారా అమ్మవారిని ప్రార్థించానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేకానంద్‌పై కవిత చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ లో పర్యటి ంచిన కల్వకుంట్ల కవిత కుత్బుల్లాపూర్ పై కనీస అవగాహన లేకుండా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మె ల్యే కెపి. వివేకానంద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం చింతల్ లోని కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యాల యంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు పత్రికా ప్రకటన ద్వారా కల్వకుంట్ల కవితపై తీవ్రస్థా యిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 2014లో ఎంపీ గా గెలిచిన కవిత, 2019లో నిజామాబాద్ లో ఓడిపోయి చెల్లని రూపాయిగా మిగిలిపోయారని, మేము తెలంగాణ జాతిపిత అయిన కేసీఆర్ బిడ్డగా మిమ్మల్ని గౌరవించామని అన్నారు. జనం బాటలో జనం లేక విలవిలలాడుతూ మతిభ్రమించి తిరుగుతున్నావని, పెరికచెరువుపై చేసిన వ్యాఖ్యలు పూర్తి అవాస్తవ మని అన్నారు. ఒక జిల్లా మంత్రి లాగా తిరుగు తున్న మీరు ఎవరి పక్షాన పని చేస్తున్నావనేది ప్రజలకు అర్థమవుతూనే ఉంద న్నారు. రేవంత్ రెడ్డి బంధువు బి.ఎన్. రెడ్డి తో నీ భర్త అనిల్ 2500 కోట్ల స్కామ్ చేసింది గుర్తుకు వస్తలేదా అని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ లో దొరికి తెలంగాణ మహిళలను కూడా అవమాన పరిచా వని, క్యూ న్యూస్ ఆఫీసు పై దాడులు చేస్తే ఇప్పటి వరకు నీపై చర్యలు లేవని అన్నారు. రాజీనామా చేసి నాలుగు నెలలైనా మీ ఎమ్మెల్సీ పదవిని ఎందుకు ఆమోదించలేదని, గతంలో కుత్బుల్లా పూర్ పర్యటనకు వచ్చిన నీవు కేంద్ర ంతో కొట్లాడయినా జగద్గిరిగుట్టలో బస్సు డిపో కట్టిస్తా అన్నావ్...? ఏమైంది నీ మాట...? ఏమై ందని అన్నారు. రాను న్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో 300 డివిజన్లలో పోటీ చేసి 200కు పైగా మళ్లీ గ్రేటర్ ఇలాకాలో జెండా ఎగరవేస్తామని, కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని అన్నారు. ఈ సమా వేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగా ణ సాయి, ఇస్మాయిల్, శివా నాయక్, మహిళా నాయకురాలు అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడారంగంలో విప్లవాత్మక సంస్కరణలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-%2047 రెండో రోజులో భాగంగా నిర్వహించిన తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సులో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడారంగంలో విస్తృత సంస్కరణలు చేపట్టి నూతన క్రీడా విధానాన్ని ప్రకటించామని, 2036 ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారుల ప్రాతినిధ్యాన్ని పెంచి అధిక పతకాలు సాధించడమే లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్, స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేసి యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని స్థాపించామని, పాఠశాల స్థాయి నుంచే క్రీడా వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకుంటూ బాలికలు, పారా అథ్లెట్లకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, లఫ్బరో యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ వంటి అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ స్థాయి శిక్షణ అందించనున్నామని తెలిపారు కాగా అనంతరం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులే రాష్ట్రానికి గర్వకారణమని, వారి సంక్షేమమే ప్రభుత్వ విధానాల కేంద్రబిందువని పేర్కొంటూ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, గ్రామాల్లో క్రీడా మైదానాలు నిర్మిస్తూ వెయ్యి ఎకరాల్లో శాటిలైట్ స్పోర్ట్స్ సిటీని అభివృద్ధి చేసి హైదరాబాద్‌ను ఒలింపిక్ సహా అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లకు ఆతిథ్య కేంద్రముగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, అథ్లెట్లకు గ్రేడెడ్ ఇన్సెంటివ్స్, ఇన్సూరెన్స్, గురువందనం వంటి పథకాలతో పాటు కోచింగ్, ఇన్నొవేషన్, అథ్లెట్ డెవలప్‌మెంట్ రంగాల్లో ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందిస్తుందని అన్నారు అలాగే ఈ సదస్సులో అజారుద్దీన్, ఏపీ జితేందర్ రెడ్డి, జయేశ్ రంజన్, అనిల్ కుంబ్లే, అంబటి రాయుడు, పుల్లెల గోపీచంద్, పీవీ సింధు, జ్వాలా గుత్తా తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## పార్కులో మౌలిక వసతులు కల్పించండి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సుభాష్ నగర్ డివిజన్, ఎస్ఆర్ నాయక్ నగర్ లో పార్కులో వాకింగ్ ట్రాక్ సరిగా లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆలూరి వెంకట శేషాచారి, గుబ్బల లక్ష్మీనారాయణలు గతంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా ఉప కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేష చారి సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ వివరణ కోరగా మంగళవారం జిహెచ్ఎంసి తుత్బుల్లాపూర్ సర్కిల్ డిఈ పాపమ్మ, ఏఈ యుగంధర్ రెడ్డి, జిహెచ్ఎంసి పార్క్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రూమ్ కు సంబంధించి ఎస్టిమేషన్ పంపించామని, మిగతావి సంబంధిత డిపార్ట్మెంట్కు ఫార్వర్డ్ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలూరి వెంకట శేషాచారి, గుబ్బల లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ ఇక్కడ వాకింగ్ చేసేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ ఉన్న వాచ్మెన్ రూమ్స్ శిథిలావస్థకి చేరడంతో ఎప్పుడు కూలిపోతుందో చెప్పలేమని వీలైనంత తొందరగా కొత్త రూమ్ తో పాటు వాష్ రూమ్ ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కూరపాటి ప్రభాకర్, పొన్నాడ శ్రీనివాస్, నూక రాజు, వల్లూరి ప్రసాద్, సోమేశ్వరరావు, ప్రవీణ్, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి సిసి రోడ్ల పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృపా కాంప్లెక్స్ వద్ద మంగళవారం కార్పొేంటర్ శ్రవణ్, జిహెచ్ఎం సి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భం గా 35 లక్షల రూపా యల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులను పరిశీలిం చారు. ముఖ్యంగా రోడ్డులో కొంత భాగం బీటీ రోడ్డుగా ఉండి బాగానే ఉన్నప్ప టికీ కొంతమంది స్థానికులు దాన్ని కూడా సిసిగా మార్చాలని కోరారు. ఈ రోడ్డు బాగానే ఉన్నందున యధావిధిగా ఉంచుదామని, దాదాపు మిగిలిన దాదాపు 350 మీటర్ల మేర సీసీ రోడ్డుని నిర్మిస్తామని కార్పొరేటర్, అధికారులు స్థానికు లకు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, ఏఈ నవీన్, రమేష్, కాలనీవాసులు అశోక్ నాయుడు, మోహన్ సింగ్, దుర్గాప్రసాద్, మనోరంజన్, శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# భారత్ ఎన్‌క్యాప్‌లో 5-స్టార్ రేటింగ్

## భద్రతలో టయోటా ఇన్నోవా హైక్రాస్ కొత్త ప్రమాణం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ ఆటోమొబైల్ భద్రతా ప్రమాణాల్లో టయోటా మరో కీలక మైలురాయిని అందుకుంది. టయోటా ఇన్నోవా హైక్రాస్ వయోజనులు, పిల్లల రక్షణ విభాగాల్లో అగ్రస్కోర్‌తో భారత్ ఎన్‌క్యాప్ భద్రతా పరీక్షల్లో 5-స్టార్ రేటింగ్ సాధించింది. ఈ సాధనతో దేశీయ మార్కెట్లోనే అత్యంత సురక్షితమైన మల్టీ పర్పస్ వాహనాల్లో (ఎంపీవీ) ఒకటిగా హైక్రాస్ నిలిచింది. భద్రతే ప్రధాన లక్ష్యంగా రూపొందించిన హైక్రాస్, టయోటా ఆధునాతన టీఎన్‌జీఏ మోనోకోక్ ప్లాట్‌ఫామ్‌పై నిర్మించబడింది. ఇది ప్రమాదాల సమయంలో అధిక రక్షణతో పాటు వాహన స్థిరత్వం, ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరుస్తుందని సంస్థ పేర్కొంది. డ్రైవర్, ముందు ప్రయాణికుడు, సైడ్ మరియు కర్టెన్ జోన్లను కవర్ చేసే 6 ఎస్ఆర్ఎస్ ఎయిర్‌బ్యాగ్‌లు, అన్ని సీట్లకు 3-పాయింట్ సీట్‌బెల్ట్‌లు, పిల్లల భద్రత కోసం ఐఎస్ఓఫిక్స్ యాంకర్లు, నాలుగు చక్రాలకు డిస్క్ బ్రేక్‌లు, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, బ్రేక్ ఫోర్స్ పంపిణీ, బ్రేక్ సహాయం, వాహన స్థిరత్వ నియంత్రణ, హిల్ స్టార్ట్ అసిస్ట్, టైర్ పీడన సూచిక వంటి సదుపాయాలు ప్రామాణికంగా అందుబాటులో ఉన్నాయి. ఇన్నోవా హైక్రాస్‌లో టయోటా సేఫ్టీ సెన్స్ ఆధునిక డ్రైవర్ సహాయక సాంకేతికతలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ముందస్తు ఢీకొనడం నివారించే వ్యవస్థ, రాడార్ ఆధారిత క్రూయిజ్ నియంత్రణ, లేన్ మార్గదర్శి సహాయం, బ్లైండ్ స్పాట్ మానిటర్, రియర్ క్రాస్ ట్రాఫిక్ అలర్ట్, ఆటో హైబీమ్ వంటి ఫీచర్లు ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలవని నిపుణులు చెబుతున్నారు. పనితీరు విభాగంలో 2.0 లీటర్ టీఎన్‌జీఏ పెట్రోల్ ఇంజిన్‌కు 5వ తరం సెల్ఫ్ చార్జింగ్ హైబ్రిడ్ వ్యవస్థను జత చేశారు. ఇది గరిష్టంగా 183.7 హార్స్ పవర్ శక్తిని ఉత్పత్తి చేస్తూ, లీటరుకు 22.16 కిలోమీటర్ల ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుంది. ఎకో, నార్మల్, పవర్ మోడ్‌లతో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లు డ్రైవర్‌కు సులభమైన నియంత్రణను ఇస్తాయి. కనెక్టివిటీ, భద్రతను మరింత బలపరిచే విధంగా అత్యవసర ఎస్ఓఎస్ కాల్, వాహన ఆరోగ్య నివేదికలు, డ్రైవింగ్ విశ్లేషణలు, దొంగిలించిన వాహన ట్రాకింగ్, రిమోట్ ఇమ్మొబిలైజర్, జియోఫెన్సింగ్ హెచ్చరికలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. తొమ్మిది స్పీకర్లతో కూడిన జేబీఎల్ ఆడియో వ్యవస్థ, పెద్ద టచ్‌స్క్రీన్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో వినోద అనుభవం మరింత మెరుగైంది. అంతర్గతంగా ప్రీమియం సౌకర్యాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. పవర్డ్ ఒట్టోమన్ సీట్లు, గాలి ప్రసరణ కలిగిన ముందు సీట్లు, బహుళ మండలాల ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పనోరమిక్ సన్‌రూఫ్ వంటి సౌకర్యాలు ఈ విభాగంలో హైక్రాస్‌ను ప్రత్యేకంగా నిలిపాయి. ఏడు, ఎనిమిది సీట్ల అమరిక ఎంపికలతో కుటుంబ అవసరాలకు అనుగుణంగా వాహనాన్ని ఉపయోగించుకోవచ్చు. బాహ్య రూపకల్పనలో బోల్డ్ గ్రిల్, మూడు ఐల ఈఎల్ఈడి హెడ్‌ల్యాంప్‌లు, పెద్ద అల్లాయ్ వీల్స్‌తో ఎస్‌యూవీ తరహా ఆకర్షణను ప్రదర్శిస్తోంది. యాజమాన్య భరోసాగా మూడు సంవత్సరాలు లేదా లక్ష కిలోమీటర్ల ప్రామాణిక వారంటీ (పొడిగింపు సదుపాయంతో), హైబ్రిడ్ బ్యాటరీపై ఎనిమిది సంవత్సరాల వారంటీ, దేశవ్యాప్తంగా 24 గంటల రోడ్‌సైడ్ సహాయం అందిస్తున్నట్లు టయోటా వెల్లడించింది. మొత్తంగా, అత్యున్నత భద్రతా రేటింగ్, అధునాతన హైబ్రిడ్ సాంకేతికత, విలాసవంతమైన సౌకర్యాలు, విశ్వసనీయతతో టయోటా ఇన్నోవా హైక్రాస్ భారతీయ కుటుంబాలకు భద్రతాయుతమైన, స్మార్ట్ మొబిలిటీ భాగస్వామిగా నిలుస్తోందని ఆటో పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# డిసెంబర్ 15..కోదాటి జయంతి!!



జాతీయ ఉద్యమంలో పాల్గొని దేశ సేవ చేశారు కోదాటి నారాయణ రావు. గ్రంధాలయ ఉద్యమం లో కోదాటి చేసిన సేవలు ఓ స్వర్ణ చరిత్ర.నెహ్రూ బీ గాంధీజీ దేశ అగ్ర నేతలతో కోదాటి కలసి పనిచేసారు.చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ స్థాపనలో కోదాటి కీలక భూమిక వహించారు.కాళోజీ బీ దాశరదిబీ వట్టికోట ఆల్వారా స్వామీ లతో వీరికి అనుభందం ఉంది.పీవీ నర్సింహారావు తో సన్నిహితంగా మెలిగారు వైష్ణవం స్వీకరించిన నియోగ కుటుంబాల వంశం వీరిది.మునగాల పరగణకు చెందిన వారు వీరి పూర్వీకులు.తెలంగాణ కో దా దు కు చెందినవారే తమ పూర్వికులని నారాయణ రావు తన పరిచయంలో చెప్పుకున్నారు.నల్లగొండ జిల్లా రేపాల గ్రామంలో 15.12.1914 లో కోదాటి నారాయణ రావు జన్మించారు.ఈనెల 15 నా కోదాటి 112 వ జయంతి. తెలంగాణ కే కాదు రెండు తెలుగు ప్రాంతాలకు కోదాటి నారాయణ రావు మార్గదర్శకులు.ఆయన జయంతిని ఘనంగా జరుపుకోవాలి.19.11.2002 లో కోదాటి నారాయణ రావు తనువు చాలించారు.

## మార్గదర్శకుడు..కోదాటి నారాయణ రావు!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : జాతీయ ఉద్యమంలో పాల్గొని దేశ సేవ చేశారు కోదాటి నారాయణ రావు. గ్రంధాలయ ఉద్యమం లో కోదాటి చేసిన సేవలు ఓ స్వర్ణ చరిత్ర.నెహ్రూ బీ గాంధీజీ దేశ అగ్ర నేతలతో కోదాటి కలసి పనిచేసారు.చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ స్థాపనలో కోదాటి కీలక భూమిక వహించారు.కాళోజీ బీ దాశరదిబీ వట్టికోట ఆల్వారా స్వామీ లతో వీరికి అనుభందం ఉంది.పీవీ నర్సింహారావు తో సన్నిహితంగా మెలిగారు వైష్ణవం స్వీకరించిన నియోగ కుటుంబాల వంశం వీరిది.మునగాల పరగణకు చెందిన వారు వీరి పూర్వీకులు.తెలంగాణ కో దా దు కు చెందినవారే తమ పూర్వికులని నారాయణ రావు తన పరిచయంలో చెప్పుకున్నారు.నల్లగొండ జిల్లా రేపాల గ్రామంలో 15.12.1914 లో కోదాటి నారాయణ రావు జన్మించారు.ఈనెల 15 నా కోదాటి 112 వ జయంతి. తెలంగాణ కే కాదు రెండు తెలుగు ప్రాంతాలకు కోదాటి నారాయణ రావు మార్గదర్శకులు.ఆయన జయంతిని ఘనంగా జరుపుకోవాలి.19.11.2002 లో కోదాటి నారాయణ రావు తనువు చాలించారు.

# సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు - విజయానికి మెట్టు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సింక్రోనీ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెడ్ ప్రవేష్ శర్మ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: విద్యార్థులకు అభిరుచి ఉన్న ఒక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం వల్ల కొత్త వాటికి అనుగుణంగా సులువుగా మారవచ్చని, త్వరగా నేర్చుకోవచ్చని సింక్రోనీలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెచ్ ప్రవేష్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం విద్యార్థులతో 'వైర్ లెస్ నెట్ వర్కులలో భద్రతా సవాళ్లు ,సాంకేతికతలు' అనే అంశంపై ఆయన తన అనుభవాల ను పంచుకున్నారు. విద్యార్థి జీవితం నుంచి అనుభవజ్ఞుడైన వృత్తినిపుణుడిగా తన ప్రయాణం యొక్క స్ఫూర్తిదాయకమైన కథనంతో ప్రారంభించి, విద్యార్థులను ప్రశ్నలు అడమని ప్రోత్సహించడమే గాక, చురుకు గా ఉండడం, స్పష్టత కోసం వారిని ప్రేరేపించారు. అభివృద్ధి, రూపకల్పన, విస్తరణ వరకు %-% సాంకేతికత యొక్క మొత్తం జీవితచక్రంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను శర్మ నొక్కి చెప్పారు. సైబర్ భద్రత వేగంగా విస్తరిస్తోందని, ప్రభుత్వ రంగంతో పాటు మంచి కెరీర్ అవకాశాలు, అధిక వేతనంతో కూడిన మంచి డిమాండ్ ఉన్న రంగమని ప్రవేష్ శర్మ తెలిపారు. విద్యార్థులు ఇష్టంతో నేర్చుకోవాలని, విస్తృతంగా అధ్యయనం చేయాలని, ఈ రంగంలో రాణించాలనే ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. డేటా సైన్స్, కృత్రిమ మేధస్సులతో సంభవిస్తున్న ప్రధాన మార్పును శర్మ అంచనా వేస్తూ, అభివృద్ధి చెందుతున్న ఐటీ ల్యాండ్ స్కేప్ పై




లోతైన అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాలను నిరంతరం నేర్చుకోవడం, కొన్నిం టిని వదిలే యడం కూడా అవశ్యమన్నారు. సంచార్ సాథీ యాప్ పై ఒక ప్రశ్నకు జవా బిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన డిజిటల్ భద్రతా చర్యలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రవేష్ శర్మ వివరించారు. డిజిటల్ సాంకేతికతపై అంతగా అవగాహన లేని సామాన్య ప్రజలను సైబర్ బెదిరింపులకు గురిచేస్తున్నట్టు ఆయన గుర్తించారు. సైబర్ భద్రతా సంఘటనలు, సైబర్ దాడులను నివారించడంలో ముందస్తుగా గుర్తించడం చాలా కీలకమని ఆయన స్పష్టీకరించారు. గీతం అక్రిడిటేషన్, ర్యాంకింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. మంజునాథా చారి అతిథిని విద్యార్థులకు పరిచయం చేయగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ జానీ బాషా వందన సమర్పణ చేశారు. ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ చెన్నుపాటి సుమంత్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్0 9) : మండలంలోని రాంనుంతల గ్రామానికి చెందిన జల్లల కొండల్ గత నెల 18న పట్టణ సమీపంలోని ముర్తుజపల్లి గేటు ఆవరణలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు పేద కుటుంబానికి చెందిన కొండలు కు అదే గ్రామానికి చెందిన శ్రీ వీరభద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 50,000/- వేలను ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి, శేఖర్, రామకృష్ణ, శేఖర్,గిరి, సత్యనారాయణ, వెంకటేశ్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జెయింట్ అబ్డామినల్ ఎయోర్టిక్ ఎన్యూరిజమ్ 'ను తొలగించి రోగి ప్రాణాలను కాపాడిన : మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ, అత్యంత క్లిష్టమైన, అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, వైద్య రంగంలో తమ నైపుణ్యాన్ని మరోసారి చాటుకుంది. బంగ్లాదేశ్‌కు చెందిన 65 ఏళ్ల మహిళకు 10.5 సెంటీమీటర్ల వ్యాసం 9 సెంటీమీటర్ల పొడవుతో కూడిన 'జెయింట్ అబ్డామినల్ ఎయోర్టిక్ ఎన్యూరిజమ్ ను తొలగించా రు. ఈ ఎన్యూరిజమ్ మూత్రపిండ ధమనుల నుంచి ఎయోర్టిక్ బైఫర్కేషన్ వరకు విస్తరించి ఉండటం వాళ్ళ అత్యంత సవాలుతో కూడిన శస్త్రచికిత్స, డాక్టర్ ప్రమోద్ రెడ్డి కందకురే చీఫ్ కార్డియోథొరాసిక్ మరియు వాస్కులర్ సర్జన్ మాట్లాడుతూ, ను సాధారణంగా 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తారు, ఎందుకంటే ఇది లక్షణాలు లేకుండానే పెరిగిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా, 60 ఏళ్లు పైబడిన పురుషులలో 4%-%8% మందిని ఇది ప్రభావితం చేస్తుంది. మహిళల్లో దీని శాతం తక్కువ (1%-%2%) ఉన్నప్పటికీ, వారిలో ఎన్యూరిజమ్ పగిలిపోయే ప్రమాదం




అధికంగా ఉండి, ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. భారతదేశంలో, లు తక్కువగా నిర్ధారణ అవుతున్నాయి. దాదాపు 60% కేసులు ఇతర పరీక్షల సమయంలో అనుకోకుండా బయటపడుతు న్నాయి. అన్యూరిజం పగిలినట్లయితే, మరణాల రేటు 55%-%64% వరకు ఉంటుంది. దీని వల్ల ప్రజల్లో అవగాహన తరచుగా స్క్రీనింగ్ ఎంతో అవసరం. శస్త్రచికిత్స సమయంలో మూత్రపిండాలు, ప్రేగులు కాళ్లకు రక్తప్రవాహం ఆగిపోకుండా కాపాడటం ప్రధాన సవాలుగా నిలిచింది. ఇందుకోసం డా. ప్రమోద ఆయన కార్డియోథొరాసిక్ బృందం ప్రత్యేక పెర్ఫ్యూషన్ టెక్నిక్‌లను ఉపయోగించి కీలక అవయవాలకు రక్తప్రసరణ నిలిచిపోకుండా నిర్వహిం చారు.భారీ ఎన్యూరిజమ్‌ను తొలగించేందుకు, మొదట ఎయోర్టా పైభాగం (ప్రాక్సిమల్) మరియు దిగువ భాగం (డిస్టల్) ను సురక్షితంగా నియంత్రించి రక్తస్రావాన్ని ఆపారు. అనంతరం పగిలే ప్రమాదం ఉన్న భారీ అన్యూరిజమ్‌ను జాగ్రత్తగా తీసివేసి, ఆ భాగాన్ని కృత్రిమ గ్రాఫ్ట్‌తో(గ్రాఫ్ట్) అమర్చారు. ఈ ప్రక్రియ అత్యంత ప్రమాదకరమైనది కావడంతో శస్త్రచికిత్సలో ప్రతీ దశను బృందం అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించింది. అన్యూరిజమ్ భారీ పరిమాణం కారణంగా ఆపరేషన్ సమయంలో పగిలే ప్రమాదం ఉన్నప్పటికీ, వైద్య బృందం మొత్తం ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. శస్త్రచికిత్స తర్వాత రోగి వేగంగా కోలుకుని ఐదు రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యారు.



# కంట్రీక్లబ్ వెల్‌కమ్ వేడుకలు షురూ

● నగరంలో వార్ ఆఫ్ డీజేస్ పేరిట సంగీత వినోద కార్యక్రమం ● ఆసియాలోనే అతిపెద్ద వేడుకను ప్రకటించిన కంట్రీక్లబ్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: కంట్రీక్లబ్ హాస్పిటాలిటీ అండ్ హాలిడేస్ ఆధ్వర్యంలో ఆసియాలోనే అత్యంత భారీ స్థాయి నూతన సంవత్సర వేడుకలను ' వార్ ఆఫ్ డీజేస్ 'ను నిర్వహిస్తున్నట్టు కంట్రీక్లబ్ సీఎండీ, వై. రాజీవ్‌రెడ్డి ప్రకటించారు. రసూల్ పూర లోని పోలీస్ హాకీ స్టేడియంలో డిసెంబర్ 31న జరుగనున్నలి ఈ వేడుకకు సంబం ధించి, మంగళవారం నాడు బేగంపేట కంట్రీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సి.సి. హెచ్.ఎల్. చైర్మన్ వై. రాజీవ్ రెడ్డి , కంట్రీ క్లబ్ ఆసియా బిగ్గెస్ట్ న్యూ ఇయర్ బాష్ 2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. నటి, ఫోక్ డ్యాన్స్ ఐకాన్ సిమ్రాన్ అహూజా కూడా హాజరయ్యారు. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన డి .జె లు వనీష్, ఎక్స్‌టసీతోలి ఈ సందర్భంగా లైవ్ డి. జె ప్రదర్శనతో ఉర్రూ తలూగించారు. ఈ సంవత్సరం కూడా దేశం లోని ముంబై, పూణే, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, సూరత్, కొల్హాపూర్ లోని తమ క్లబ్‌లు రిసార్ట్‌లలో "ఆసియాలోనే అతిపెద్ద న్యూ ఇయర్ బాష్ 2026'ని ఏర్పాటు చేస్తున్నామన్నారు, సిటీకి సంబంధించి తమ ప్రధాన వేడుక, "వార్ ఆఫ్ ది డిజేస్' నగరంలోని పోలీస్ హాకీ స్టేడియంలో జరుగనుందని, దీనిలో ప్రముఖ తారల ప్రదర్శనలు, డిజె సెట్స్‌తో పాటు టాలీవుడ్ తారల డాన్స్ ప్రద ర్శనలు, నేపథ్యగాయకులు మ్యూజికల్ నైట్ ప్రధాన ఆకర్షణగా పేర్కొన్నారు. 2025 సంవత్సరం సంస్థకు అత్యంత కీలకమైనది, వృద్ధి, వ్యూహాత్మక విస్తరణ, అలాగే దేశవ్యాప్తంగా రిక్రియేషన్ సేవలను బలోపేతం చేసిన సంవత్సరం అని చెప్పారు. ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా 30 కొత్త ఫ్రాంచైజీలను ప్రారంభించడం ద్వారా కంట్రీ క్లబ్ నెట్‌వర్క్ గణనీయంగా విస్తరించిందని, దీంతో సభ్యులకు మరింత చేరువవుతున్నామని ఆయన చెప్పారు. క్రీడలు, ఫిట్‌నెస్, కమ్యూనిటీ రిక్రియేషన్ లో భాగంగా, కంట్రీ క్లబ్ పలు క్లబ్ లొకేషన్లలో పికిల్ బాల్ కోర్టులను ఏర్పాటు చేసింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పిక్ లే బాల్ వేగంగా ప్రాచు ర్యం పొందుతున్న నేపథ్యంలో, కంట్రీ క్లబ్ త్వరలో అంతర్జాతీయ పిక్ లే బాల్ టోర్నమెంట్‌లను నిర్వ హించే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు.

# బీసీ నాయకులు ఆత్మ హత్యలు చేసుకోకండి

● కలిసి పోరాడి మన హక్కులను సాధించుకుందాం ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ డా. అవ్వారు వేణు కుమార్‌లి మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థలకు 23% ఉన్న రిజర్వేషన్లను, రేవంత్ సర్కార్ 17.7 శాతానికి తగ్గించి బీసీలను నయవంచన చేశారు అని అన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ బీజేపీ రెండు వేర్వేరు ముఖాలు చూపిస్తోంది. శాసనసభలో బిల్లుకు మద్దతు ఇస్తూ, బయట ముస్లిం కోణాన్ని సాకు చూపించడం ద్వంద్వ వైఖరి అని ఆయన విమర్శించారు. నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలను ఓబిసి జాబితాలో చేర్చిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటప్పుడు ఇప్పుడు ముస్లిం కారణాన్ని చెప్పడం బేస్‌లెస్ వ్యాఖ్య అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. బీసీ బిల్లుపై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశంలో మోదీ గారి దృష్టికి తీసుకువెళ్లి, లోక్‌సభలో చర్చ పెట్టి, పార్లమెంట్ ఆమోదం వెంటనే తీసుకోవాలని ఆయన కోరారు. ఇలా చేస్తే బీసీల గౌరవం, నమ్మకం, ఆశీస్సులు ఆదరణ బిజెపికి దొరుకుతుందని అన్నారు. భారతదేశంలో తమిళనాడు రాష్ట్రం తెలంగాణ బీసీలకు మోడల్ రాష్ట్రమని, అక్కడ ప్రజలు రిజర్వేషన్లను 33 సంవత్సరాలుగా 69% రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. అందులో బీసీలు 50 % రిజర్వేషన్లు తీసుకొని అన్ని రంగాలలో ముందుకు పోయారు. భారతదేశంలో 2 స్థానంలో అతిపెద్ద జిడిపి కలిగి ఉన్నది.బీసీల ను ఏకతాటిపైకి తెచ్చి బీసీ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించుకునే వరకు పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. చివరిగా సాయి ఈశ్వరాచారి మరణంపై స్పందిస్తూ ఆత్మహత్యలు కాదు %-% ఉద్యమం కావాలి. ప్రాణాలు ముద్దు. హక్కులు పోరాటంతోనే వస్తాయని బీసీ యువతకు పిలుపునిచ్చారు.

# చంద్రాయన్‌పల్లి జి.పిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిచూపుతాం

▶▶ ప్రజలంతా ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటేసి సర్పంచ్‌గా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతా ▶▶ చంద్రాయన్‌పల్లిలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్‌మద్దతు సర్పంచ్‌అభ్యర్థినీ ఆమనగంటి రాధ రమేష్‌రెడ్డి



గ్రామస్థులతో సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ సర్పంచ్ మద్దతుదారులు



గ్రామాభివృద్ధి గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీ

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09):ప్రజలంతా తనను ఆశీర్వ దించి సర్పంచ్‌గా గెలిపిస్తే చం ద్రాయన్‌పల్లి గ్రామ పంచా యతిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిచూపుతామని కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీ ఆమనగంటి రాధ రమేష్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి కలకొండ నుండి ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటైన చంద్రాయన్‌పల్లిని పట్టించుకునేవారు కరువై ప్రజలు నేటికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రధానంగా చంద్రాయన్‌పల్లి నుండి వితాయిపల్లి, చంద్రాయన్‌పల్లి నుండి సంద్రాల్లగడ్డతాండ జి.పి పరిధిలోని రెడ్డిపురం, తోడులుగుండుతాండ, మర్రిబండ తాండాలతో పాటు చంద్రాయన్‌పల్లి నుండి నల్లవారిపల్లి గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా సరైన రోడ్డు వసతిలేక రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మారుమూల గ్రామాలు, తాండాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరుచేస్తున్నదని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చంద్రాయన్‌పల్లి సమీప గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించడానికి, గ్రామపంచాయతి పరిధిలో ప్రజలకు అవసరమైన సిసి రోడ్లు, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. ఈ మేరకు చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతిలో మంగళవారం వార్డుసభ్యుల అభ్యర్థులు జయలక్ష్మియాదయ్య, అవ్వారి జ్యోతి పాండు, ఎలుగుల శేఖర్,గడుసు తానయ్య, గడిగె సాలమ్మయాదయ్య, అల్లె శ్రీను, బైకని శేఖర్, మెండె సురేష్, గడుసు అరుణ దాసు, ఎల్సని యాదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి సర్పంచ్ అభ్యర్థినీ రాధరమేష్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని కాలనీలలో కలియతిరుగుతూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకొని ఈనెల 17న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా ఉంగరం గుర్తుకు ఓటేసి సర్పంచ్‌గా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని రాధరమేష్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, కసిరెడ్డి నర్సిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,కసిరెడ్డి యాదిరెడ్డి , ముత్తయ్య, పడాల బాల్‌రాం, బైకని బద్రి, కసిరెడ్డి కొండల్‌రెడ్డి, జగ్గారెడ్డి, దోనాల రజీనికాంత్‌రెడ్డి మెండె రాజు, గడిగె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అవినీతి వ్యతిరేఖ దినోత్సవం..




మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9): ప్రపంచ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా మంగళవారం ది సిటిజన్స్ కౌన్సిల్ ఆద్వర్యంలో అవినీతికి వ్యతిరేఖంగా, న్యాయపరమైన సమాజాన్ని నిర్మించడంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీతారాం దూళిపాళ మాట్లాడుతూ అవినీతికి పాటు పడుతున్న అధికార, అనధికారుల భరతం పడుతామని, అధికారులత ఒత్తిడితో కాని, రాజకీయ నాయకుల వత్తిడితోకాని ఎవరైనా అవినీతికి పాల్పడితే సంబందిత అధికారులతో ముందుకు వెళ్లి అవినీతిని అంతమెందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, మోహమ్మద్ ఆరిఫ్, అందె లక్ష్మణ్‌రావు, దిలిప్‌కక్కడ్, రామ్‌సుబ్బారెడ్డి, శ్రీధర్, సుమనళిని, కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, దేవిప్రియ, ఉదయ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శబరిమలకి స్వాములు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9): మణికొండ మున్సిపల్‌లోని బిఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్ స్వామి, తిరుమల్ రెడ్డి(18వ పడి), పి. సునీల్, సురేందర్, సంఘం ప్రశాంత్, ఆదర్శ్, సారియా, రేవంత్‌యాదవ్, నితిష్‌యాదవ్, మనోజ్, నిఖిల్ రాజ్‌లు అకుంఠిత దీక్షతో మండల రోజులు పూజలు నిర్వహించి మణికొండ ఆంజనేయ స్వామి ఆలయంలో శరణ గోశలతో కూడిన ఇరుముడి దారణ గావించి ల్యాంకో హిల్స్ రహదారిలో గల హనుమంతుని ఆలయంలో సామూహిక బిక్ష చేసి శబరిమలకి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సీతారాం దూళిపాళ, కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందెలక్ష్మణ్‌రావు, సుమనళిని, భరత్‌రెడ్డిలు కలిసి విడ్కోలు పలికారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి : సీఐ జానకిరామ్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహ కరించాలని సిఐ జానకిరామ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆకుతోటపల్లి, శెట్టిపల్లి, సింగంపల్లి, పోలేపల్లి, మాలేపల్లి గ్రామాలలో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిఘాపించామని, మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీలలో రెండో దఫా పంచాయతీ ఎన్నికలు ఈ నెల 14న జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నాయకులు, ప్రజలు కృషి చేయాలన్నారు. శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఎవరైనా ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన, సమస్యలు సృష్టించిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేష్, సీతారాం రెడ్డి, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.